భవనం పైనుండి పడి పెయింటర్ మృతి

-జోడిమెట్ల కాకతీయ అపార్టుమెంటులో ఘటన

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

వలస కార్మికుడు ఒకరు 15వ అంతస్తు పైనుండి కిందపడి మృతిచెందిన సంఘటన పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోచారం పిఎస్‌పరిధిలోని జోడిమెట్ల సమీపంలోని హరిహర కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న కాకతీయ అపార్టుమెంటులో ఈసంఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన వినోద్(35) అనే వలస కార్మికుడు జోడిమెట్లలోని కాకతీయ అపార్టుమెంటులో పెయింటింగ్ పనిచేస్తున్నట్లు తెలిపారు. రోజుమాదిరిగానే వినోద్ పెయింటింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు 15వ అంతస్తునుండి కిందపడగా అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం దూరప్రాంతాలనుండి కార్మికులనుతీసుకువచ్చి ఇష్టానుసారంగా పనులుచేయిస్తున్నట్లు తోటికార్మికులు ఆరోపించారు. కార్మికులకు సేఫ్టీవిషయంలో ఎలాంటి ముందస్తుచర్యలు తీసుకోవడంలేదని కార్మికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం ఆస్పత్రికితరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉద్రిక్తత

-ఫుట్‌బాల్ ఆడేందుకు వెళ్లిన విద్యార్థుల మధ్య ఘర్షణ

తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఫుట్‌బాల్ ఆడేందుకు వెళ్లిన విద్యార్థులు, పాఠశాల విద్యార్థులమధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరిపై ఒకరు దాడిచేసుకోవడంతో విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. ఇరువర్గాలు వేరు వేరుగా పోలీసులకు ఫిర్యాదుచేశారు. పట్టణంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు, మరో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఇరువర్గాల మధ్య గొడవమొదలైంది. ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. ఈ విషయం ప్రైవేట్ స్కూల్ విద్యార్థుల కుటుంబసభ్యులకు తెలియడంతో పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకొని ఎదురుదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇరువర్గాల విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా గాయపడ్డారు. దీంతో ఇరువర్గాలవారు పట్టణ పోలీస్టేషన్‌వద్దకు చేరుకొని వేరువేరుగా ఫిర్యాదుచేశారు.

అన్నిహంగులతో జిల్లా కోర్టు భవన నిర్మాణం

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



న్యాయవాదులతో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

అన్నిహంగులతో జిల్లా కోర్టు భవననిర్మాణం చేపడుతామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో వికారాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకలసౌకర్యాలతో జిల్లా కోర్టు భవననిర్మాణం పూర్తిచేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తులకు ప్రత్యేక క్వార్టర్లు నిర్మించడంతోపాటు బార్ అసోసియేషన్ భవనం, కక్షిదారులకు అవసరమయ్యే హోటల్, క్యాంటీన్ ఇతర సౌకర్యాలతో కూడిన నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఇంకా ఏమైనా వసతులు కావాలంటే బార్ అసోసియేషన్ సభ్యులు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. కోర్టు భవననిర్మాణ పనులు త్వరగా చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లవకుమార్, సీనియర్ న్యాయవాదులు సంపూర్ణానంద్, నారాయణ, శంకరయ్య, రమేష్ పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఉద్వాసన కార్యక్రమం

పాత దేవుడి ఫోటోలకు పూజలు చేస్తున్న కమిషనర్ రామలింగం

కీసర, ఆగస్టు 8, ప్రభాతవార్త:

కీసరసర్కిల్ పరిధిలోని చీర్యాల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం ఘనంగా ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కీసరసర్కిల్ కమిషనర్ రామలింగం మాట్లాడుతూ ఉద్వాసన కార్యక్రమం అంటే మన ఇంట్లో పూజించే దేవుడు పటాలు, ఫోటోలు అన్నింటిని రోడ్డు మీద, చెట్లకింద, చెరువులలో, ఆలయాల్లో వేయకుండా చీర్యాల లక్ష్మీనృ సింహస్వామి ఆలయం దగ్గరికి ప్రజలు అందరూ తీసుకురావాలని కోరారు. ఈదేవుడి ఫోటోలను గుడి దగ్గర పంతులు పూజచేసిన తరువాత సర్కిల్ శానిటేషన్ సిబ్బంది ఫ్రేమ్ పేపర్, గ్లాస్ సెపరేట్ చేసి డిస్పోస్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఈ సంతోష్‌కుమార్, ఎస్ఎస్ నానునాయక్, ఎన్ఎసి ఇంజనీరింగ్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా ఓటరు జాబితా పూర్తిచేయించాలి

-టిపిసిసి ప్రధాన కార్యదర్శి, పరిగి ఎస్ఐఆర్ ఇంచార్జ్ ఏనుగు జంగారెడ్డి

జంగారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

నిర్దిష్ట గడువులోగా వందశాతం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తిచేయించేలా కృషిచేయాలని టిపిసిసి ప్రధానకార్యదర్శి, పరిగి ఎస్ఐఆర్ ఇంచార్జి ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ఎఎస్‌డి లిస్టును తయారుచేసి సన్నద్ధంగా ఉంచాలని వివరించారు. దూరప్రాంతాల్లో ఉన్న ఓటర్లనుగుర్తించి పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటరుజాబితా సవరణ, ఫారాలనిర్వహణ, ఇంటింటి సర్వే, అర్హులైన ఓటర్ల నమోదు, తొలగింపులు, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై సమగ్రంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, జిల్లాపార్టీ కార్యదర్శులు అజీంపటేల్, కండ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులసేవే ధ్యేయంగా సొసైటీ పాలకవర్గాలు

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నూతన సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్‌లో సముచిత గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శనివారం నందిగామ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం వైస్‌చైర్మన్‌గా కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన పాతలావత్ తావుర్యనాయక్, డైరక్టర్‌గా లక్ష్మయ్యను కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్ సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘాలు రైతుల అభివృద్ధికి కేంద్రబిందువులుగా పని చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. నూతనంగా ఎన్నికైన సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేస్తూ రైతులసమస్యలను పరిష్కరించడంతోపాటు సంఘాలను ఆర్థికంగా బలో పేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పదవులు దక్కని కార్యకర్తలు నిరాశచెందాల్సిన అవసరంలేదని, పార్టీకోసం కష్టపడేవారికి రాబోయేరోజుల్లో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రవిగుప్త, ఇందూరి శ్రీనివాస్, చిల్కమారి నరసింహ, గోవిందునాయక్, పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

అర్హులైన ఓటరు పేరు తొలగితే సహించం

-అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదు
-ఆగస్టు 10లోగా ఎన్యుమరేషన్ ఫారాల సవరణ, డిజిటలైజేషన్ పూర్తిచేయాలి
-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

అర్హతకలిగిన ప్రతి ఓటరుకు ఓటుహక్కు ఉండేలా, అనర్హులపేర్లకు చోటులేకుండా పారదర్శకమైన, కచ్చితమైన, తప్పులులేని ఓటరుజాబితాను రూపొందించడమే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026) ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి స్పష్టంచేశారు. ఓటరుజాబితా రూపకల్పనలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, బూత్‌స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా పోలింగ్‌కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల సవరణ, డిజిటలైజేషన్, ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ తదితర అంశాలపై శనివారం రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు జరిగిన పురోగతితోపాటు, రానున్నరోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన వివరించారు.

ఆగస్టు 10 కీలకం..

ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25నుంచి ఆగస్టు 10వరకు బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి సందర్శనలు నిర్వహిస్తూ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 10న పోలింగ్‌కేంద్రాల హేతుబద్ధీకరణప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరుజాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 17నుంచి సెప్టెంబర్ 16వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరించడంతోపాటు, ఆగస్టు 17నుంచి అక్టోబర్ 15వరకు వాటిని పరిష్కరించే ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. అక్టోబర్ 19, 2026న తుది ఓటరుజాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ తదితర ప్రక్రియలను పూర్తిస్థాయిలో చేపట్టి ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అర్హుల పేరు తొలగొద్దు...

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరుపేరు కూడా ఓటరు జాబితానుంచి తొలగిపోకూడదు. అదేసమయంలో అర్హతలేని వ్యక్తులపేర్లు కూడా జాబితాలో ఉండకూడదు. ఎలాంటి తప్పులకు తావులేకుండా రూపొందించడమే ఎస్ఐఆర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ స్పష్టంచేశారు.

నాలుగు అంశాలపై పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ...

ప్రస్తుతం ఉన్న ఓటర్లసంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా నాలుగు అంశాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. పోలింగ్‌కేంద్రం పేరుమార్పు, పోలింగ్‌కేంద్రం స్థల మార్పు, కొత్త పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న పోలింగ్ కేంద్రాల విలీనం వంటి అంశాల ఆధారంగా ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

1,200మంది దాటితే కొత్త కేంద్రం...

గతంలో ఒక పోలింగ్ కేంద్రానికి గరిష్టంగా 1,400మంది ఓటర్ల పరిమితి ఉండగా, ప్రస్తుతం ఆ పరిమితిని 1,200కు తగ్గించినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్‌కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

గేటెడ్ కమ్యూనిటీల్లోనూ పోలింగ్ కేంద్రాలు...

పట్టణప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ నివసించే ఓటర్లకు పోలింగ్ రోజున ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మరణించిన వారి పేర్ల తొలగింపుపై జాగ్రత్త...

సమావేశంలో రాజకీయపార్టీల ప్రతినిధులు పలు సూచనలుచేశారు. ఒకేప్రాంతంలో రెండు, మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్న సందర్భాల్లో ఓటర్లకు మరింతచేరువగా, సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయాలని కోరారు. రాజకీయపార్టీల ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించి, ఎన్నికలసంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తగినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి...

ఎస్ఐఆర్-2026ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడానికి రాజకీయపార్టీల ప్రతినిధులు, బూత్‌స్థాయి అధికారులు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ వికాస్‌మహతో, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్‌కమిషనర్ నారాయణఅమిత్, ఈఆర్ఓలు సరిత, పార్థసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, డిఆర్ఓ శారదాదేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్రగుప్తా పాల్గొన్నారు.

వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి గౌరీ సతీష్, బీఆర్ఎస్‌నుంచి సత్తు వెంకట్ రమణరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బాబులాల్, బిజెపినుంచి ఎన్.మల్లారెడ్డి, ఎస్.విజయ్‌కుమార్, బిఎస్పీ నుంచి బి.అనంతరాములు, అదిరాల రవికుమార్, ఎఐఎంఐఎంనుంచి మహమ్మద్ తాహెర్, సిపిఐ నుంచి కె.నరసింహారెడ్డి, జె.ఆనంద్‌గౌడ్, విజయానందన్, జె.సదానందం, జి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు

ప్రమాదంలో పెన్నార్ పరిశ్రమ కార్మికులు

-ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని పనిచేస్తున్న కార్మికులు
-చోద్యం చూస్తున్న యాజమాన్యం

పెన్నార్ పరిశ్రమకు వెళ్ళే దారిలో కార్మికుల అవస్థలు

మోమిన్‌పేట్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ప్రాణాలను అరచేతులోపెట్టుకొని విధులు నిర్వహించుకోవడానికి తప్పనిసరి పరిస్థితిలో వెళ్ళాల్సిన పెన్నార్ పరిశ్రమ కార్మికుల అవస్థలు ఇన్నీ అన్నీ కావు. మోమిన్‌పేట్ మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామశివారులోగల పెన్నార్ పరిశ్రమ నిర్వాహకుల నిర్లక్ష్యం, రోడ్డు వేయకపోవడం, ఉన్న దారినైనా బురదకాకుండా గట్టిమట్టికూడా వేయని కారణంగా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు వర్షాకాలంతో ప్రధానరహదారి పిడబ్ల్యు రోడ్డు నుండి కంపెనీవరకు సుమారు ఒకకిలోమీటరుకు పైగా రోడ్డంతాబురద, వర్షపునీటితో గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనాలపై వెళ్ళే కార్మికులు నిత్యం పగలనకా, రాత్రనకా నానా తంటాలుపడి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. క్షణం కనుమరుగైనా ప్రాణాలుపోయే పరిస్థితి నెలకొందని అంటున్నా, ఎవరూ పట్టించుకోవడంలేదని అంటున్నారు. విధులకు హాజరుకాకపోతే కంపెనీనుండి బహిష్కరణ, అలా అని వెళితే రహదారిలో ఎప్పుడు బురదలో పడిపోతామోనన్న భయం, ఈవిషయమై పరిశ్రమ యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్లు వవహరిస్తూ మీరు రాకపోతే మరొకరు పని చేస్తారన్న ధీమాతో పనికి వస్తే రండి లేకపోతే మానేసుకోండి, మీలాంటివారు ఎందరో పనిచేయడానికి వస్తారన్న దబాయింపుతో తప్పనిసరి పరిస్థితిలో కంపెనీలో పనిచేయడం జరుగుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కనీసం పరిశ్రమవద్దకు వెళడానికైనా దారిని పునరుద్ధరిస్తే, వర్షాకాలంలో వరదనీరు, బురదలేకుండా ఉంటే ప్రమాదాల బారినపడకుండా పరిశ్రమవద్దకు వెళ్ళడానికి సౌకర్యంగా ఉంటుందని కార్మికులు వాపోతున్నారు.

కార్మికశాఖ అధికారులు, కార్మికపంఘాల నాయకులు స్పందించి వెల్‌చాల్ పెన్నార్ పరిశ్రమను పర్యవేక్షించి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కనీస సౌకర్యాలైన ఉద్యోగభద్రతలను కల్పించాలని కోరుతున్నారు. కనీసం కార్మికులకు కావలసిన చట్టపరమైన, న్యాయబద్ధమైన తదితర అంశాల అమలుపై యాజమాన్యం చొరవ తీసుకుని కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు ఏకపక్షంలో నెరవేర్చాల్సి వస్తుందని, కనుక కార్మికుల ఆశలు నిరాశకాకముందే తగినన్యాయం చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో మూకుమ్మడిగా పరిశ్రమలో పనిచేసే కార్మికులను శ్రమదోపిడీ చేస్తున్న పెన్నార్ పరిశ్రమ కార్మికుల ఆవేదనను యాజమాన్యం చవిచూడవలసి వస్తుందని డిమాండ్‌చేశారు. ఇప్పటికైనా కార్మికుల శ్రమదోపిడీని అరికట్టే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు కోరారు.

శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత

-తాండూరు డిఎస్పీ నర్సింగ్‌యాదయ్య

తనిఖీల్లో పట్టుబడిన వాహనాలు

తాండూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య అన్నారు. తాండూరు పట్టణంలోని మాణిక్‌నగర్‌లో శనివారం ఉదయం పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5గంటలకే పోలీసు బృందాలు కాలనీని దిగ్బంధంచేసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా ఆదేశాలమేరకు తాండూరు డిఎస్పీ నర్సింగ్‌యాదయ్య ఆధ్వర్యంలో కాలనీని పూర్తిగా జల్లెడపట్టారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ తనిఖీల్లో రౌడీషీటర్లు, అనుమానితులు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని అన్నారు. చట్టవ్యతిరేక, అక్రమకార్యకలాపాలకు తావులేకుండా పోలీసులు నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలులేని 68వాహనాలను పోలీసులు గుర్తించారు. 65ద్విచక్ర వాహనాలు, 3ఆటోలు ఉన్నట్లు డిఎస్పీ నర్సింగ్‌యాదయ్య వెల్లడించారు. అదేవిధంగా 54మద్యం బాటిళ్లతోపాటు గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వాహనాలకు సరైనపత్రాలను చూపించి తమ వాహనాలను తీసుకువెళ్లాలని సూచించారు. ఈతనిఖీల్లో పట్టణ సిఐ పరమేశ్వర్‌గౌడ్, రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు కాలనీల్లో బోనాల ఉత్సవాలు

-పూర్తయిన ఏర్పాట్లు

శివారెడ్డిగూడ మారుతీనగర్‌లోని పోచమ్మ ఆలయం

ఘట్‌కేసర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బోనాల పండుగ ఆషాఢమాసంలో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ అమ్మవారిజాతర అనంతరం వచ్చే ఆదివారం ఇక్కడ బోనాల పండుగ జరుపుకుంటారు. ఎన్ఎఫ్‌సినగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, దత్తాత్రేయనగర్, సాయిసందీప్‌కాలనీ, పరమేశ్వరీనగర్, శివారెడ్డిగూడ మారుతీనగర్-శ్రీనిధినెస్ట్ కాలనీల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీల ఆధ్వర్యంలో గ్రామదేవతల ఆలయాలకు రంగులువేసి మామిడి, వేపతోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతోఅంకరించారు. పోచమ్మ, బంగారుమైసమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ తదితర గ్రామదేవతలకు పూజలుచేయనున్నారు. భక్తిశ్రద్ధలతో వండిన అన్నం, బెల్లం, పాలను కుండలో ఉంచి పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. డప్పు శబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య బోనాలను సామూహికంగా ఊరేగించేందుకు సిద్ధమవుతున్నారు. మున్సిపల్ సిబ్బంది ఆయాకాలనీల్లో రోడ్లను శుభ్రంచేసి పారిశుధ్య పనులు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటుచేశారు. బోనాల సందర్భంగా నాయకులు పెద్ద సంఖ్యలో ప్లెక్సీలు ఏర్పాటుచేశారు.

కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష

-కోర్టు కేసుల్లో జాప్యం ఉండకూడదు: ఇన్‌స్పెక్టర్

మహేశ్వరం ఆగస్టు 8, ప్రభాతవార్త:

మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో కోర్టు డ్యూటీ అధికారులతో (సిడిఓ) సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు జరిగిన సమావేశంలో కోర్టు విధులనిర్వహణ, పెండింగ్‌కేసులకు సంబంధించిన అంశాలపై ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రరెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమన్లు, వారెంట్ల అమలులో జాప్యంలేకుండా చర్యలు తీసుకోవాలని, కోర్టు ఆదేశాలను సకాలంలో అమలుచేయాలని సూచించారు. అలాగే కోర్టులకు సమర్పించాల్సిన నివేదికలను నిర్దేశసమయంలో అందజేయడం, న్యాయస్థానాలు, ప్రాసిక్యూషన్ అధికారులతో సమన్వయం పెంచుకోవడంపై చర్చించారు. సమావేశంలో కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జిహెచ్ఎంసి కార్మికుడి మృతి

శంషాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొనడంతో జీహెచ్ఎంసీ కార్మికుడు మృతిచెందిన ఘటన శంషాబాద్ ఆర్జిఐఎ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ సంజీవ్ వివరాల ప్రకారం.. శంషాబాద్ పరిధిలోని సిద్ధాంతికి చెందిన రాచమల్ల ముత్యాలు (58), జీహెచ్ఎంసీ కార్మికుడిగా పనిచేస్తున్నారు. శనివారం సాయంత్రం 4.20 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న టిఎస్ 07యూకె 5821 నంబరు గల అశోక్ లేలాండ్ వాహనం వేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో ముత్యాలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్ తల్లి ఒడికి

జవహర్‌నగర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

పదిహేను రోజుల క్రితం ఇంటి నుంచి తప్పిపోయిన దివ్యాంగుడు అఖిల్‌ను జవహర్‌నగర్ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. అంబేద్కర్ నగర్‌లోని తన నివాసం నుంచి గత నెల 26న బయటకు వెళ్లిన 24ఏళ్ల అఖిల్ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పలు పత్రికలు, వార్తాచానళ్లలో వచ్చిన కథనాలను పరిగణనలోకి తీసుకున్న జవహర్‌నగర్ ఠాణా సిఐ సైదులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలింపు చర్యలను ముమ్మరంచేశారు. తన పేరు, చిరునామా, తల్లిదండ్రుల ఫోన్ నంబర్ కూడా చెప్పలేనిస్థితిలో ఉన్న అఖిల్‌ను గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది. అంబేద్కర్‌నగర్ నుంచి బోయిన్‌పల్లి వరకు వందకు పైగా సిసి కెమెరాలను పరిశీలించిన పోలీసులు అఖిల్ ఆ పరిసర ప్రాంతాల్లోనే తిరుగుతున్నట్లు గుర్తించారు. మరోవైపు మున్సిపల్‌సిబ్బందికి అఖిల్ వివరాలను చేరవేసి అప్రమత్తంచేశారు. ఈక్రమంలో శనివారం ఉదయం బాలానగర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతున్న అఖిల్‌ను మున్సిపల్ సిబ్బంది గుర్తించి జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సిఐ సైదులు ప్రత్యేక బృందాన్ని అక్కడికి పంపించారు. పోలీసులు అఖిల్‌కు దుస్తులు తొడిగించి కారులో ఠాణాకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమారుడు క్షేమంగా దొ

ఎన్ఎఎస్ఐ సభ్యురాలిగా శాస్త్రవేత్త నిర్మల ఎంపిక

అత్తాపూర్ ఆగస్టు8,ప్రభాతవార్త :

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక శాస్త్రీయ సంస్థలలో ఒకటైన నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎఎస్ఐ) సభ్యురాలిగా ఐసీఏఆర్-జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ ప్రధాన శాస్త్రవేత్త డా. బి. నిర్మల ఎంపికయ్యారు. వ్యవసాయ, మొక్కల శాస్త్రల రంగంలో ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. 1930లో స్థాపించబడిన ఎన్ఎ ఎస్ ఐ భారతదేశపు అత్యంత పురాతన జాతీయ సైన్స్ అకాడమీ. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించడం, శాస్త్రవేత్తలకు జాతీయ వేదికను కల్పించడం, పరిశోధన ఫలితాల వ్యాప్తి, శాస్త్ర-సమాజ అనుసంధాన కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యకలాపాలను ఈ అకాడమీ నిర్వహిస్తోంది. 2007 వ్యవసాయ పరిశోధనా సేవ బ్యాచ్‌కు చెందిన డా. బి. నిర్మల, గతంలో ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ , హైదరాబాద్‌లో సేవలందించారు. డా. నిర్మల ఇప్పటివరకు 88 పరిశోధనా వ్యాసాలు, 23 సాంకేతిక వ్యాసాలు, 14 పుస్తకాలు, 33 పుస్తక అధ్యాయాలు, ఏడు సాంకేతిక బులెటిన్లు, 22 శిక్షణ మాన్యువల్స్ ప్రచురించారు. సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ కార్యక్రమాల ప్రధాన పరిశోధకురాలిగా దేశవ్యాప్తంగా 12,468 ఫ్రంట్‌లైన్ ప్రదర్శనలను సమన్వయం చేసి, మెరుగైన వ్యవసాయ సాంకేతికతలను రైతులకు చేరవేసి సాగు వ్యయాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించారు. డా. నిర్మలకు లభించిన ఈ గౌరవం భారత వ్యవసాయ పరిశోధన రంగంలో ఆమె విశిష్ట సేవలకు నిదర్శనమని, ఇది ఐసీఏఆర్-నార్మ్‌కు కూడా గర్వకారణమని సంస్థ పేర్కొంది.

భగవద్గీత శ్లోకాలు పఠించిన 'సంస్కార' విద్యార్థులు

లాల్‌దర్వాజా వేదిక నుండి భగవద్గీత శ్లోకాలు పఠిస్తున్న విద్యార్థులు

చాంద్రాయణగుట్ట, ఆగస్టు 8, ప్రభాతవార్త : ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలలో భాగంగా లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిణి మహంకాళి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రతి రోజు సాయంత్రం ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖతోపాటు స్థానిక సంస్థలు, అకాడమీల విద్యార్థుల ప్రదర్శనలు కట్టిపడేస్తున్నాయి. సంస్కార సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ ఆకుల శ్రీరాములు ఆధ్వర్యంలో గురువులు గణపతి రవికుమార్, గిరిజల పర్యవేక్షణలో విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు రాగ, భావ యుక్తంగా, స్పష్టమైన ఉచ్చారణతో పఠించారు. ప్రతి ఆదివారం ఉదయం ఉప్పుగూడ శ్రీ మంగళ ముఖి హనుమాన్ దేవాలయ ఆవరణలో భగవద్గీత ఉచిత తరగతులను నిర్వహి స్తున్నట్లు శ్రీరాములు వెల్లడించారు. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ రాజ రాజేశ్వరి, సంస్థ చైర్మన్ ఆకుల శ్రీరాములు, గురువులు రవికు మార్, గిరిజలను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సురేష్, శివకుమార్, రాజేశ్వర్,శ్రీధర్‌రావు,నర్సింగ్‌రావు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

తాను సంతకాన్ని పోర్జరీ చేసినట్లు నిరూపిస్తే
చంచల్‌గూడ జైలుకు వెళతా : గడ్డం శ్రీనివాస్‌యాదవ్

సైఫాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త: నగరంలోని హైందవి జూనియర్ కళాశాల అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని రుజువు చేస్తే నేరుగా తాను చంచల్‌గూడ జైలుకు వెళతానని ఆ విద్యా సంస్థల ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. ఈ ఏడాది ఫైర్ సెఫ్టి కోసం తమ కళాశాల నుంచి ఏలాంటి దరఖాస్తును చేసుకోలేదని, గత ఏడాది జిహెచ్ఎంసికి మాత్రమే దరఖాస్తు చేసుకున్నామని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. ఫైర్ సెఫ్టి కోసం తాను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని పోర్జరీ చేసినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. రంగనాథ్ సంతకాన్ని ఏవరైన పోర్జరీ చేస్తే వారిని గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం తమ కళాశాలలను కొంత మంది టార్గెట్ చేసి ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్లు రాము, రఫత్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్.

మెహిదీపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త : ఆషాడ మాస బోనాల ఉత్సవాలు కార్వాన్ నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. బోనాల ఉత్సవాలలో భాగంగా చారిత్రాత్మక గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం తరఫున ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు దేవాలయాలకు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ క్రమంలో శనివారం లంగర్ హౌస్ డివిజన్ లోని బుజిలి మహంకాళి అమ్మవారికి, నల్ల పోచమ్మ అమ్మవారికి, కట్ట మైసమ్మ అమ్మవారికి, గుండు పోచమ్మ అమ్మవారికి చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివేక్ గౌడ్, దినేష్, భరత్, శ్యామల, వీరాస్వతి, గీత, ఆకుల భాస్కర్, రాజు, ఆకుల భాగ్య, లతా, నాగులపల్లి శ్రీకాంత్, వినోద్ సింగ్ లు ఉన్నారు.

బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయం వద్ద పోలీసుల భద్రత

జూబ్లీహిల్స్, ఆగస్టు 8, ప్రభాతవార్తర్ష

బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఎమ్మెల్యే కాలనీ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో గత ఏడాది కూల్చేసిన పెద్దమ్మతల్లి ఆలయం వద్ద బోనాలు సమర్పించేందుకు స్థానికులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఎమ్మెల్యే కాలనీని అనుకుని దాదాపు 8 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఒక పక్కగా ఉన్నటువంటి పెద్దమ్మతల్లిని స్థానికులు చాలా కాలంగా కొలుస్తున్నారు. ఏడాది క్రితం ఈ స్థలంలో ఆలయాన్ని నిర్మాణ పనులు చేపట్టడంతోపాటు బోనాల వేడుకలు నిర్వహించడంతో షేక్‌పేట రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ఆలయ నిర్మాణాన్ని తొలగించడంతో పాటు అమ్మవారి విగ్రహాన్ని తరలించడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొద్దిరోజులపాటు వివిద సంఘాల ప్రతినిధులు స్థానికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు కేసులు సైతం నమోదు చేశారు. ఆలయాన్ని కూల్చడం చట్ట విరుద్ధమంటూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా బోనాల పండుగ సందర్భంగా తాము పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పిస్తామని స్థానికులు హైకోర్టులో పిటిషన్ వేశారు. వివాదాస్పద స్థలంలో బోనాలు సమర్పించేందుకు ప్రయత్నిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, స్థలం మొత్తం ప్రభుత్వానిదని రెవెన్యూ శాఖ వాదించింది. ఈ మేరకు ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్ కుమార్ స్థానికుల అభ్యర్థనను తోసిపుచ్చారు. ఈ వ్యవహారంపై ఈనెల 21న కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థలం వద్ద బంజారాహిల్స్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నేడు కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల జాతర..

కార్వాన్ ఆగష్టు8,ప్రభాతవార్త : సుప్రసిద్ధ మహిమాన్వితా కార్వాన్ దర్బార్ మైసమ్మ,మహాంకాళిమైసమ్మ ఉమ్మడి దేవాలయాలలో బోనాల మహోత్సవంను పురష్కరించుకుని ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన జరుగుచున్నాయి. ఈ సందర్భంగా కమిటి పాలక వర్గం బోనాల కార్యక్రమాలు వివరిస్తూ..వారం రోజులపాటు అమ్మవారి ఘటం కార్వాన్ పరిసర వివిధ భస్తీలలో ఊరేగుతూ భక్తుల పూజలందుకుంటుందిశనివారం 8నసాయంత్రం విద్యుత్ దీపాల అలంకరణలతో అమ్మవారి తోట్టెల తోట్టలచౌక్ నుండి బయలుదేరి బండిఅడ్డ,శక్కర్ కోట్,(భజరంగ్ వ్యాయం శాల) మీదుగా భక్తుల సందడితో శోభాయమానంగా బయలెల్లి పురాణాపూల్,హారాదర్వాజ,టప్పాచబుత్ర గుండా రాత్రి 9గం.లకు మందిర ప్రాంగణంలో స్థాపన జరుగుతోంది.అనంతరం తెలంగాణ ప్రభుత్వం వారిచే సాస్కృతిక జానపద కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ తెలిపారు.9న తెల్లవారుజామున ఉదయం 5గం.ల నుండి అమ్మవారికి బోనాల గండదీపము, నైవేద్యములు కొనసాగుతాయి.అనంతరం స్థానిక బాల, బాలికలచే భరత నాట్య ప్రదర్శన,అతిథుల ఆహ్వానం,

అమ్మవారి తోట్టలకు పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ.

సన్మానం,రాత్రి 8గం.లకు మాతా జాగరణ కార్యక్రమం 10న మద్యాహ్నం 2గంలకు పోతురాజు మహాంకాళీ దేవాలయం నుండి బయలుదేరి నల్ల పోచమ్మ దేవాలయం వద్ద గావు,2.20 ని.లకు రంగం,3గం.లకు బలిగంప ఊరేగింపు,సా.4గం.లకు మెరిట్ సాదించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతుల ప్రదానం,4.30ని.లకు అతిథుల స్వాగతం,5గం.లకు ఫలహారపు బండ్లకు స్వాగతం,రాత్రి 9గం.లకు అమ్మవారి తోట్టెల ఊరేగుతూ నిమర్జన ఇత్యాది కార్యాక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను దిగ్విజయం చేసి అమ్మవారికృపకు పాత్రులు కాగలరని ఆలయకమిటి కొరింది.

జెహెచ్‌పిఎస్‌లో ఉత్సాహభరితంగా సాగిన ఎంయూఎన్ -3.0

**జూబ్లీహిల్స్, ఆగస్టు 8, ప్రభాతవార్తఃఃః

పోచంపల్లి రహదారిపై నీరు చేరిన దృశ్యం

అధ్వానం చౌటకూరు-పోచంపల్లి రహదారి

-వర్షం పడితే బురదమయం...గుంతల్లో ప్రయాణం

చౌటకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల కేంద్రం నుంచి పోచంపల్లికి వెళ్లే ప్రధాన రహదారి ఆధ్వానస్థితికి చేరుకుంది. దీంతో వర్షం కురిస్తే రోడ్లపై ఉన్న గుంతల్లోకి నీరు చేరుకోవడం, బురదమయం కావడం, ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు ఆధ్వాన స్థితికి చేరుకున్న విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే దామోదర్ రాజనర్సింహా వైద్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నందున ఆధ్వానస్థితికి చేరుకున్న తమ రోడ్డు దుస్థితిపై దృష్టి సారించాలని గ్రామస్థులు వినతి చేస్తున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చడంతో పాటు బురద సమస్యను పరిష్కరించాలని, త్వరలో శాశ్వత రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రికి వినతి చేస్తున్నారు.

హరితహారానికి తూట్లు..పట్టించుకోని అధికారులు

చెట్లు నరికేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన కొమ్మలు

చౌటకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోచంపల్లి రహదారి చుట్టుపక్కల ఉన్న చెట్లను నరికేస్తూ పర్యావరణానికి తూట్లు పొడవడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమంలో ఓ వైపు పచ్చదనం కోసం లక్షలు వెచ్చించి మొక్కలు నాటుతుండగా మరోవైపు పెరిగిన చెట్లను నరికేస్తూ ప్రజాసంపదను దోచుకుంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రకృతిని ఆహ్లాదపరుస్తూ పచ్చదనాన్ని ఇస్తున్న చెట్లను కొందరు ఆక్రమార్కులు యదేశ్ఛగా నరికేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.

కొత్త మొక్కలు-పాత చెట్ల కొట్టివేత...

గ్రామాల్లో నర్సరీలలో మొక్కలను పెంచుతూ ప్రతి ఇంటికి మొక్కలను పంపిణిచేస్తూ ఒకవైపు మొక్కల పెంపకానికి ప్రజలను చైతన్యవంతులను చేస్తుండగా మరోవైపు పెరిగిన చెట్లను నరికేస్తున్నా తమకేం పట్టనట్లుగా అధికారులు వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన చెట్లను నరికేసి యదేశ్ఛగా వాహనాల్లో తరలిస్తున్నా అడ్డుకునే వారు కరువవడంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతోంది. చెట్లను నరికేస్తున్నారని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా నరకడాన్ని అడ్డుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అటవీ శాఖ, రెవన్యూ అధికారులు స్పందించి పర్యావరణ పరిరక్షణకు చెట్లను అక్రమంగా నరికేయకుండా అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

'చలో పొరా దేవి'కి తరలిన గిరిజనులు

భారీగా తరలి వెళుతున్న గిరిజనులు

నారాయణఖేడ్, ఆగస్టు 8 ప్రభాతవార్త : నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించిన 'చలో పొరాదేవి' కార్యక్రమానికి గిరిజన నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద త్తున హాజరయ్యారు. కార్యక్రమానికి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, దేవిదాస్ మహారాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బంజారా నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు వివిధ గిరిజన తండాలకు చెందిన నాయకులు తరలివచ్చారు. నాయక్, కార్‌భారీ, పూజారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గిరిజన సమాజానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు, ఐక్యతను చాటేందుకు నిర్వహించిన కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. కార్యక్రమంలో గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ

ఎమార్పిఎస్ అధ్యక్షునిగా రమేష్‌కు నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలో ఎమార్పీవ్ జిల్లా ఇంచార్జి సైదులు, విహెచ్‌పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా నవిన్, బాబు, శ్రావణ్, అధికార ప్రతినిధిగా మహేష్, ప్రధాన కార్యదర్శులుగా ఎల్లం, శంకర్, కోశాధికారిగా గణేష్, కార్యదర్శిగా లక్ష్మీనరసయ్య, సురేష్, సహాయ కార్యదర్శులుగా రమేష్, ఎల్లం, శ్రీనివాస్, గోపాల్,స్వామిలు ఎన్నికైనట్లు తెలిపారు. దుర్గమ్మ, రాజమణి, స్వరూప, బాచుపల్లి పాండులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో బోనాల ఊరేగింపు

వెల్దుర్తి, ఆగస్టు 8. ప్రభాతవార్త : మండల కేంద్రంలోని భాష్యం విద్యా మందిర్‌లో శనివారం విద్యార్థులు పోతరాజుల నృత్యాలు, బోనాల ఊరిగింపుతో ఘనంగా బోనాల పండుగలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాలు మహిళలు విద్యార్థి పాఠశాల నిర్వాకులు గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు పోతురాజుల విన్యాసాలు

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక దృష్టి

రామాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి వై జంక్షన్ ఆధ్య హోటల్ మలుపు వద్ద తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇటీవల ఇదే ప్రాంతంలో స్కూల్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురై రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో పోలీసు అధికారులు జంక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం రామాయంపేట సీఐ సైదానాయక్ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను చేపట్టారు. జంక్షన్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ మార్కింగ్స్ ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళ వాహనదారులకు జంక్షన్ స్పష్టంగా కనిపించేలా లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు సీఐ తెలిపారు. ఓవర్ స్పీడ్, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి వాటిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ మార్కింగ్స్ ఏర్పాటు

రామాయంపేట వై జంక్షన్ ప్రాంతంలో ఏర్పాట్ల పరిశీలిస్తు వలు సూచనలు చేస్తున్న సీఐ సైదా

వై జంక్షన్ వద్ద భారీ వాహనాల రాకపోకలు, అధిక వేగం కారణంగా గతంలోనూ పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా విద్యార్థుల ఆటో ప్రమాదం తీవ్ర ఆందోళనకు దారితీయడంతో ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పోలీసుల ప్రత్యేక చర్యలు వాహనదారులకు భద్రత కల్పించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు దోహదపడనున్నాయి. వాహనదారులు జంక్షన్ వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని, వేగాన్ని తగ్గించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ సైదా నాయక్ సూచించారు.

బీరంగూడలో సీసీ రోడ్డు ప్రారంభం

బీరంగూడలో సీసీ రోడ్డు ప్రారంభం

అమీన్‌పూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఎస్ఎల్ఎన్ హోమ్స్ నుంచి నల్లూరి హైట్స్ అపార్ట్‌మెంట్స్ వరకు మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్‌రెడ్డి సొంత నిధుల తో నిర్మించిన సీసీ రోడ్డును పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట దంపతులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన లో వ్యక్తిగతంగా ముందుకొచ్చి సీసీ రోడ్డు నిర్మించడం అభినందనీయమ న్నారు. రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు ప్రయాణం సులభతరం కానుందని పేర్కొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

వెల్దుర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త : పదవి కోసం కాదు ప్రజల కోసం రాజన్న ఫౌండేషన్ ద్వారా పేదలకు సొంత నిధులతో ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తిలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి నాణ్యమైన కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తామని, పదవులు వస్తాయి పోతాయి కానీ ప్రజలు చేసిన సేవ శాశ్వతంగా నిలిచిపోతుందని, అలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులను కొనసాగిస్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో పేదలు కంటి సమస్యతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక కంటి ఆపరేషన్లు చేసుకోక, కంటి అద్దాలు కొనలేక ఎంతోమంది బాధపడతారని అలాంటిది ఉచితంగా పరీక్షలుచేయించి కంటికి అద్దాలను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి. వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్. మాజీ జెడ్పిటిసి అమృత ఆంజనేయులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి. మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి. నాయకులు తలారి మల్లేశం. శేఖర్ గౌడ్. శంకరయ్య. రవి. మల్లేశం. పాల్గొన్నారు.

కేసులో ప్రతిభ కనబరిచిన హోంకార్డుకు సత్కారం

హోంగార్డ్ రాజును సన్మానిస్తున్న ఎస్ఐ అరుణ్ కుమార్

గుమ్మడిదల, ఆగస్టు 8, ప్రభాతవార్త: గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాద కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన హోంగార్డు రాజును ఎస్సై అరుణ్‌కుమార్ అభినందించారు. రోడ్డు ప్రమాదం అనంతరం పరారైన వ్యక్తిని గుర్తించేందుకు ఎలాంటి ప్రత్యక్ష ఆధారాలు లేకపోయి నప్పటికీ, హోంగార్డు రాజు చాకచక్యంతో దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి కారణమైన వాహనాన్ని నడిపిన నిందితుడిని గుర్తించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అందించిన సమాచారంతో కేసు దర్యాప్తు వేగవంతమై నిందితుడిని గుర్తించి చట్టం ముందుకు తీసుకురావడం సాధ్యమైంది. ఈ సందర్భంగా గుమ్మడిదల ఎస్సై అరుణ్ కుమార్ హోంగార్డు రాజుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, అంకితభావం, సమయస్ఫూర్తి తో పనిచేయడం పోలీసు శాఖకు గర్వకారణమని ఎస్సై అన్నారు.

చేనేత కళ మన సంస్కృతి ప్రతిభకు ప్రతీక

చేనేత సంఘం అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్

కొండపాక, ఆగస్టు 8, ప్రభాతవార్త: చేనేత కళ మన సంస్కృతికి, ప్రతిభకు ప్రతీక అని చేనేత పారిశ్రామికి సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా దుద్దెడ చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించి, సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ జెండాను అవిష్కరిం చారు. అనంతరం చేనేత రంగానికి తెలంగాణ ఉద్యమానికి విశేష సేవలం దించిన అచార్య కొండ లక్ష్మణ్ బాపుజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నేత కార్మికులను గౌరవించడం మనందరి బాధ్యత అన్నారు. సీనియర్ చేనేత కార్మికుడు వడ్లకొండ యాదగిరిని సంఘం తరపున నేత వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె శివ కుమార్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మంచాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, నాయకులు దోమాల ఎల్లం, ఉప సర్పంచ్ జానకీయాదగిరి, చేనేత పాలక మండలి సభ్యులు అంజనేయులు, గోనె శ్రీనివాస్ కిష్టయ్య, నరేందర్, లక్ష్మినారాయణ, వీరేశం, సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న చేనేత సంఘం నాయకులు

సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

పండుగ సాయన్నకు ఘన నివాళులు

చేర్యాల, ఆగస్టు 8,ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం కోసం నిజాం పాలన కు వ్యతిరేఖంగా పోరాడిన మహనీయుడు పండుగ సాయన్ననని మెపా మండలా ధ్యక్షుడు చింతల పర్శరాములు అన్నారు. శనివారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్‌లు పాల్గొని సాయన్న చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పర్శరాములు మాట్లాడుతూ రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి అమరుడైన వీరుడు పండుగ సాయన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి, చేర్యాల పట్టణ సొసైటి సభ్యులు చింతల మల్లేశం, పాక బాలయ్య, పొన్నం పరమేశ్వర్, కానుగు స్వామి, కిషన్, ఆకాష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ ఆగస్టు 8 ప్రభాతవార్త : రజాకర్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి రాష్ట్ర విముక్తికోసం ప్రాణాలర్పించిన వీరుడు పండగ సాయన్న 135వ జయంతి వేడుకలు శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ భీమ్ ఆర్మీ, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా బస్టాండ్ నుండి ప్రధాన జాతీయ రహదారి మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం పండుగ సాయన్నముదిరాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దురావణ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం పండగ సాయన్న ముదిరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు శంకర్, నరసింహ, గోపాల్, బాలరాజు, విజయ్, రాములు, మహమ్మద్ అలీం పాల్గొన్నారు.

ధనశ్రీలో హెల్త్ క్యాంప్

మొగుడంపల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త : మొగుడంపల్లి మండలం ధనశ్రీ గ్రామంలో యూ ఫీల్డ్ దెమ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపులో భాగంగా రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారికి వైద్య సూచనలు, అవసరమైన సలహాలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు క్రమం తప్ప కుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో యూ ఫీల్డ్ దెమ్ సంస్థ అధికారులు, పంచాయతీ కార్యదర్శి నాగ భూషణం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదం

సిద్దిపేట రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త : నర్సాపూర్ చౌరస్తా లయన్స్ క్లబ్‌లో స్పార్క్‌కుంగ్ పూ అకాడమీ ఆధ్వర్యంలో కుంగ్ పూ బెల్ట్ టెస్ట్ శనివారం నిర్వహించారు. సిద్దిపేట అర్బన్ మండల ఎంఈవో ఇంద్రనగర్ హెచ్ఎం రాజా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితం గడపడానికి మార్షల్ ఆర్ట్ తోడ్పడుతుందని తెలిపారు.లయన్స్‌క్లబ్ సిద్దిపేట ఇన్‌చార్జి జోజి మాట్లాడుతూ ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం విధిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. స్పార్క్‌కుంగ్‌పు సిద్దిపేట ఇన్స్‌పెక్టర్ సి.హెచ్.బాలు, ఇన్‌స్పెక్టర్స్ ఎం.రమేష్.టి.శ్రీనివాస్, యు.శ్రీనివాస్, డి.యాదగిరి. 15 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ 15 మంది ఆరెంజ్ బెల్ట్, 14 గ్రీన్ బెల్ట్, 15 మంది బ్లూ బెల్ట్, 5 పర్పుల్ బెల్ట్ అందుకున్నారు. బెల్ట్‌లు అందుకున్న వారికి అతిథులు సర్టిఫికెట్స్,మెడల్స్‌ను బహుకరించారు.

పింఛన్ల మంజూరులో కాంగ్రెస్ శ్రేణులు ముందుండాలి

కొల్చారం, ఆగస్టు 8, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాల్లో నూతన పింఛన్ల మంజూరుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.గత పదేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు కాక పోవడంతో అనేక మంది అర్హులైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన పింఛన్ల మంజూరుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. మంగళవారం నుంచి ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులను నేరుగా తీసుకెళ్లి, సంబంధిత దరఖాస్తు ఫారాలను పూర్తి చేయించి పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముందుండి ప్రజలకు సహకరించాలని సూచించారు.పింఛన్ల దరఖాస్తు, అర్హత లేదా ఎంపిక విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత నాయకులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నూతన పింఛన్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరారు.

నేడు హద్నూర్‌లో బోనాల ఉత్సవాలు

-ముస్తాబైన శ్రీ మహంకాళి ఆలయం

న్యాల్‌కల్, ఆగస్టు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో ఈ నెల 9వ తారీఖున శ్రీ మహాంకాళి అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామంలోని శ్రీ మహాంకాళి ఆలయంలో ప్రతి ఆషాడ మాసంలో చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శ్రీ మహాంకాళీ ఆలయానికి రంగులు వేసి మామిడి తోరణాలు కట్టి బోనాల ఉత్సవాలకు ముస్తాబు చేశారు. గ్రామానికి చెందిన మహిళలు అమ్మవారికి సామూహికంగా బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటి నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి

సాయన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసి నేతలు

రామాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త : పండుగ సాయన్న సామాజిక సేవలు, ధైర్యసాహసాలు, సమాజం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం అన్నారు. శనివారం పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని రామాయంపేటలో ముదిరాజ్, సదర్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుంచి రామాయంపేట బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, పుట్టి సందీప్, దేవుని రంజిత్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు పచ్చంటి రాము, ముదిరాజ్ సదర్ సంఘం అధ్యక్షుడు గుడాల లింగం, నాయకులు దేవుని నర్సింలు, రెడ్డమైన నరేష్, ఇట్లా శ్రీశైలం, దాకి స్వామి, సుంకోజి దామోదర్, ముదిరాజ్ నాలుగు బేడాల పెద్దలు, సదర్ సంఘం పెద్దలు, బీసీ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ట్రెస్మా నూతన కార్యవర్గం ఎన్నిక

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 8, ప్రభాతవార్త : తెలంగాణ గుర్తింపు పొందిన సంగారెడ్డి పాఠశాలల యాజమాన్య సంఘం సంగారెడ్డి సమావేశం శుక్రవారం సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించారు.సమావేశంలో సంగారెడ్డి మండల విద్యాశాఖాధికారి విద్యాసాగర్, ట్రస్మా రాష్ట్ర సలహాదారు పి.లింగగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం..

జిల్లా అధ్యక్షుడు ఈ.విజయ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పాండురంగారావు, కోశాధికారి, ఎం.డి.ఆసిఫ్, ఉపాధ్యక్షులు: లింగయ్య, ధవల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ, సురేంద్రప్రసాద్, అశోక్‌గౌడ్, మహిళా ప్రతినిధి: శ్రీమతి మంజుల ప్రమాణస్వీకారం చేశారు.

ప్రశాంతంగా బోనాల పండుగను జరుపుకోవాలి : సిఐ

పటాన్‌చెరు, ఆగస్టు 8, ప్రభాతవార్త : ఐడీఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని బొల్లారం సీఐ సుధీర్ కుమార్ కోరారు. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సీఐ తెలిపారు.

ఘనంగా విద్యార్థులకు ప్రతిభా పోటీలు

అమీన్‌పూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త : సూర్య ది గ్లోబల్ స్కూల్, అమీన్‌పూర్ క్యాంపస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్య పిన్నాకిల్-సీజన్ 3 ఘనంగా సాగింది. ఇందులో 42 పాఠశాలలకు చెందిన 1,200 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఆర్ట్, డ్యాన్స్, బాస్కెట్‌బాల్, ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా సూర్య ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్, ట్రస్టీ ఏవిఎల్ ధరిత్రి మాట్లాడుతూ... ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. డ్యాన్స్‌లో మెరు ఇంటర్నేషనల్ స్కూల్, బాస్కెట్‌బాల్‌లో జెనెసిస్(బాలురు), రాక్‌వెల్ (బాలికలు), ఖోఖోలో ఎంజేపీ టీబీసీడబ్ల్యూఆర్ (బాలురు),సూర్య ది గ్లోబల్‌స్కూల్ బాచుపల్లి(బాలికలు) విజేతలుగా నిలిచాయి.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నర్సాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రంజిత్ కుమార్ అన్నారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు లోతట్టు ప్రాం

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

-చంద్రపురి కాలనీలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హస్తం గూటికి

జవహర్‌నగర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని చంద్రపురికాలనీ డివిజన్‌లో కాంగ్రెస్‌పార్టీలోకి భారీగా చేరికలుజరిగాయి. చంద్రపురికాలనీ కమ్యూనిటీ హాల్‌లో డివిజన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లె పూల శ్రీకాంత్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీసమావేశంలో వివిధపార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జవహర్‌నగర్ మాజీఎంపిటిసి పరశురాం, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు నర్ర మహేష్, యువజన నాయకుడు బబ్లూముదిరాజ్, రాహుల్ కదం ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలనుంచి మంచిస్పందన లభిస్తోందన్నారు. ఉచిత విద్యుత్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతంచేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పలు పార్టీల నుంచి చేరికలు.చంద్రపురి కాలనీలో జరిగిన ఈ చేరికలతో కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా మరింత బలం చేకూరిందని నాయకులు తెలిపారు. ఇతరపార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్‌లో సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పార్టీబలోపేతానికి కలిసి పనిచేసే అవకాశం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ కుటుంబంలోకి చేరిన ప్రతి ఒక్కరికీ నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేషిగౌడ్, మాజీ డిప్యూటీమేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి కల్లేపల్లి సదానంద్, రాష్ట్రమహిళా కార్యదర్శి అనంతలక్ష్మి, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణుముదిరాజ్, కుతాడి శ్రీకాంత్, కుతాడి సాయికుమార్, జమాల్పూర్ నవీన్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఈగ శ్వేత, బల్లి శ్రీనివాస్, కారింగుల రాజుగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్‌కుమార్, గోనె చిట్టిబాబు, రజితగోపాల్, విజయ్‌రాయ్, గండి సునీత, బొబ్బిలి మంజుల, బూడిద వెంకటేష్, అలివేలు పాల్గొన్నారు.

రైతులకు అండగా.. సొసైటీలకు లాభాల బాటగా!

-మేకగూడ సొసైటీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్ ఏకగ్రీవం

కొత్తూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:

మేకగూడ సహకారసంఘం చైర్మన్‌గా కొత్తూరు మండలం ఎస్‌బిపల్లి గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ అంబటి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికపత్రాన్ని ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా అంబటి ప్రభాకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు పూర్తిస్థాయిలో అందేలా సహకార సంఘాల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రైతులకు అవసరమైన సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు సకాలంలో అందేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. సహకారసంఘాల టర్నోవర్‌ను పెంచడంతోపాటు వాటిని లాభాలబాటలో నడిపించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని అన్నారు. అనంతరం చైర్మన్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ కోసం నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన అవకాశాలు లభిస్తాయని స్పష్టంచేశారు.

పిఎసిఎస్‌కు కొత్తచైర్మన్‌గా యెన్నం శ్రీధర్‌రెడ్డి

-నియామకపత్రాన్ని అందించిన ఎమ్మెల్యే శంకర్

చైర్మన్ యెన్నం శ్రీధర్‌రెడ్డి సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

కేశంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:

కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్‌గా యెన్నం శ్రీధర్‌రెడ్డిని, డైరెక్టర్లను నియమించారు. నూతనంగా నియమితులైన వారికి శనివారం నియామక పత్రాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడ్డవారిని గుర్తించి పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పిఎసిఎస్ ద్వారా రైతులకు మరింత మెరుగైనసేవలు అందించేందుకు కృషిచేస్తానని శ్రీధర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మండలం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్‌పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ కరుణాకర్, లింగం, అమీర్, గ్యార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం..!

-రంగాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

నందిగామ, ఆగస్టు 8, ప్రభాతవార్త:

నందిగామమండలం రంగాపూర్‌గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు అంటూ తల్లులకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పరిధిలో జరిగిన ఈ సమావేశానికి రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని, అప్పుడేపుట్టిన పసిపిల్లలకు తల్లిపాలుపట్టాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జింకల బసవరాజ్, వార్డు సభ్యులు, సర్పంచ్ తనయుడు గోవు రవికుమార్, ఎఎన్ఎం జ్యోతి, రేణుక, అంగన్‌వాడి టీచర్లు జైధనలక్ష్మి, ఆర్.సుజాత, జి.సంతోష, కె.హేమలత, ఆశా వర్కర్లు కె.శోభ, ఎ.మహేశ్వరి, నాట్కో ట్రస్ట్ వాలంటర్ రజిత, స్వప్న గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పదవీబాధ్యతలను స్వీకరించిన ముగ్గురు చైర్మన్లు

నందిగామ, ఆగస్టు 8, ప్రభాతవార్త:

నందిగామ మండలంలో నందిగామ, మేకగూడ, చేగూరు పిఎసియస్ చైర్మెన్లుగా ముగ్గురు శనివారం బాధ్యతలను స్వీకరించారు. నందిగామలో చైర్మన్‌గా కుందారం వెంకటరెడ్డి, మేకగూడ అంబటి ప్రభాకర్, చేగూరు పసుల బుచ్చయ్యలు బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా కొలువుతీరిన సొసైటీ చైర్మన్‌తో పాటు, పాలకవర్గం సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి.కుమారస్వామిగౌడ్, మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు జంగ నర్సింలు పూలమాలలు వేసి శాలువులతో సన్మానించారు. కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, సర్పంచులు మంకాల శ్రీశైలం, బుగ్గ నర్సింలు, గొర్లపల్లి అశోక్, నాయకులు సింగిల్ విండో వైస్ చైర్మన్‌లు చేగూరు దుబ్బ లక్ష్మయ్య, నందిగామ తార్యనాయక్ , మేకగూడ విగ్నేశ్వర్‌రెడ్డిలు, ఎఎంసి డైరెక్టర్ నర్సింలు, చేగూరు ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, నందిగామ వెంకటేష్‌గౌడ్, ధరూర్ సతీష్‌పటేల్, డైరెక్టర్‌లు మెగావత్ రవినాయక్, కేశమోని ఆంజనేయులు, చేగూరు సిఈవో వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందించడం అభినందనీయం

షాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

షాబాద్ మండలంపరిధిలోని హైతాబాద్‌లోని జెపిహెచ్ఎస్ పాఠశాలలో అమెజాన్ అదనపు పోషకాహార కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా పరిధిలోని కందుకూర్, యాచారం, షాబాద్ మండలాల్లోని 130 ప్రభుత్వ పాఠశాలల్లో 9,071 మందికి పైగా పిల్లలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ ఉదయం పౌష్టికాహారం అందించడం అభినందనీయమని అన్నారు. ఆకలి కారణంగా పిల్లలు బడికి రాకపోవడాన్ని అరికట్టి, తరగతి గదిలో వారి ఏకాగ్రతను మెరుగుపరిచేందుకు కార్యక్రమంచేపట్టారని పేర్కొన్నారు. విద్యార్థులు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోని భాగా చదువుకోవాలని సూచించారు.

సెరినిటి పాఠశాలలో బోనాల ఉత్సవాలు

కీసర, ఆగస్టు 8, ప్రభాతవార్త:

1813వ సంవత్సరంలో హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలలో ప్లేగు వ్యాధి వ్యాపించి వేలాదిమంది చనిపోవడంతో ప్రజలు అమ్మవారిని వేడుకుంటూ ఆ బోనాల సంప్రదాయాన్ని ప్రారంభించారని పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. శనివారం నాగారం సెరినిటి పాఠశాల ఆవరణలో విద్యార్థులుచేసిన బోనాలవేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతిసాంప్రదాయాలు ఉట్టిపడేలా డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల నడుమ వేపకొమ్మలు చేతబట్టి విద్యార్థులు బోనాలు ఎత్తుకుని గుడివరకు సామూహికంగా కదలివచ్చారు. విద్యార్థులు అమ్మవారి పాటలకు నృత్యాలుచేసి అలరించారు. ఈ సాంప్రదాయ వేడుకలకు విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నోముల జంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడే మారేడ్‌పల్లి మైసమ్మ బోనాలు : కిట్టు యాదవ్

కంటోన్మెంట్,ఆగస్టు 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్, మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీమైసమ్మదేవాలయప్రాంగణంలో ఆది,సోమవారాల్లో ఆషాడమాస బోనాలు,పలహార బండి ఊరేగింపును బారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు ఆలయ నిర్వాహకులు, ఆర్గనైజర్లు చిర్రబోయిన క్రిష్ణయాదవ్ (గొల్లకిట్టు), తిరుమల్ వంశీలు తెలిపారు. శనివా రం మీడియాతో కిట్టు యాదవ్ మాట్లాడుతూ రెండు రోజులు పాటు జరిగే పలహార బండ్ల ఊరేగింపు సందర్భంగా మారేడ్‌పల్లి ప్రధాన రోడ్డు మార్గాల్లో బారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యేలు ఎన్.శ్రీగణేష్,నవీన్ యాదవ్‌లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే తలసానికి అభినందనలు తెలిపిన ఈఓ,పండితులు

కంటోన్మెంట్,ఆగస్టు 8 ప్రభాతవార్త:

మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సహాయ సహకారాలతో సికింద్రాబాద్ మహంకాలి బోనాలు, జాతర ఘనంగా నిర్వహించేందుకు శనివారం అలయ గుత్త మనోహర్‌రెడ్డి, ఆలయ పండితులు మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి తలసానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తలసానికి ఆలయ పండితులు ఆశీర్వచనం చేసి అభినందనలు తెలిపారు.

అమెజాన్ కృషి అభినందనీయం

-ఎ.మధుసూధన్‌రెడ్డి, విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు

షాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 130 ప్రభుత్వ బడుల్లో చదువుతున్న 9,000 మందికిపైగా పిల్లలకోసం, అమెజాన్‌సంస్థ సరికొత్త పోషకాహార కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎ. మధుసూధన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. షాబాద్ మండలం, హైతాబాద్‌లోని జె.పి.హెచ్.ఎస్. పాఠశాలలో అమెజాన్ అదనపు పోషకాహార కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో, అమెజాన్ సమకూర్చిన నిధులతో ముందుకు సాగుతోందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆకలి సమస్య వల్ల పిల్లలు బడికి రాకపోవడాన్ని తగ్గించే ఉద్దేశంతో మొదలుపెట్టిన ఈ పథకం, ఇప్పటివరకు 5 మిలియన్లకు పైగా భోజనాలను అందించడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని కందుకూర్, యాచారం, షాబాద్ మండలాల్లోని 130 ప్రభుత్వ పాఠశాలల్లో 9,071 మందికి పైగా పిల్లలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ ఉదయం పౌష్టిక ఆహారం అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం, ఇప్పటివరకు 5 మిలియన్లకు పైగా భోజనాలను విజయవంతంగా అందించింది మరియు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి విజయవంతమైన ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య నమూనాకు అద్దం పడుతోందన్నారు.

బోనాల వేళ..అంబేద్కర్ నగర్ బస్తీలో చెత్త కంపు

బేగంపేట ఆగస్టు 8, ప్రభాతవార్త:

బోనాల జాతర సందర్భంగా భక్తులంతా అమ్మ వారి ఆలయాలకు బోనాలు,సాక సమర్పించేందుకు తరలి వెళ్తుంటారు.అయితే డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీ వద్ద చెత్త చెదారం పెద్ద ఎత్తున పేరుకు పోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బస్తీ నుంచి మహిళలు బోనాలతో సమీ పంలోని బస్తీ వద్ద ఉన్న అమ్మ వారి ఆలయానికి తరలి వెళుతుంటార ని,ఈ సమయంలో బస్తీకి ముందు పెద్ద ఎత్తున చెత్తకుప్పలు పేరుకు పోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని,దోమలు అధికంగా ఉన్నాయ ని,సంబంధిత అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకోకపో వడంపై మహిళలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే బస్తీలో పేరుకు పోయిన చెత్త కుప్పలను తొలగించాలని స్థానిక మహిళలు కోరుతున్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం

యూసుఫ్‌గూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు మన ఆచార సంప్రదా యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్‌నగర్ కాలనీలో సీనియర్ కాంగ్రెస్‌నాయకులు వేముల స్రవంతి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవార్లకు సారె, పొటేళ్లను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయిత్రినగర్ డివిజన్‌పరిధిలోని 11అమ్మవార్ల దేవాలయాల్లో పూజాసామాగ్రిని అందజేశారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఆశాడ మాసంలో ప్రతి ఇంటి నుంచి బోనం ఎత్తుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న కొత్త సంప్రదాయమని తెలిపారు. అమ్మ వారి ఆశీస్సులతో తెలంగాణరాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరు సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయిత్రినగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరింటి మస్తాన్‌రెడ్డి, కన కయ్య ముదిరాజ్, రాము, రమణ, వాసు, కృష్ణారెడ్డి, లడ్డు, విజయ్, వీరేశం, శ్రీనివాస్, అంజయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను బోధించాలి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :

చిన్నారులకు చిన్ననాటి నుంచే చదువుతోపాటు మనసంస్కృతి సంప్రదాయాలు పండుగ పర్వదినాల ప్రత్యేకతలను తెలియపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనిధి విద్యాసంస్థల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు అన్నారు. శనివారం కళ్యాణ్‌నగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఆశాడ బోనాలు సంబరాలను అంగరంగా వైభవంగా జరుపుకున్నారు. చిన్నారులు అమ్మవారికి బోనం ఎత్తడం పోతురాజుల వేశధారణలతోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సుకుమార్, కృష్ణవేణి, ప్రిన్సిపల్ గీతా, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, విజయలక్ష్మి, కవిత, సంధ్యారాణి, నాగమణి, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరథి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని భాగ్యరథి డిగ్రీకళాశాల డైరెక్టర్ నల్ల జైశంకర్‌గౌడ్ అన్నారు. శనివారం చింతల్ భాగ్యరథి డిగ్రీకళాశా ల విద్యార్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాలకు కళాశాల ప్రిన్సిపల్ నవీన్‌రాజ్, కళాశాల అధ్యాపక బృందం, టీచింగ్, నాన్ టీచింగ్‌స్టాఫ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులుఅమ్మవారి వేశాధారణ, తెలంగాణ సంస్కృతిసంప్రదాయాలను ఉట్టిపడేలా చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నా యి.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,తోపాటు భక్తి, ఐక్యత, ప్రకశిక్షణ, సాంస్కృతిక విలువల పెంపుదలలో ఒక భాగమన్నారు.

ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి: ఎమ్మెల్యే

యూసుఫ్‌గూడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :

ఆశాడ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని జూబ్లీహిల్స్ శాసనస భ్యులు నవీన్ యాదవ్ అన్నారు. శనివారం బోరబండ డివిజన్‌లో ఆశాడ మాస బోనాల పండుగను పురస్క రించుకుని శ్రీ సాయిబాబా దేవాలయం వద్ద మాజీ కార్పొరేటర్ మాజీ ఉప మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని 30 దేవాలయాలకు చీరా సారెలు అమ్మవారి నైవేద్యానికి 30 మేకలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్‌తో పాటు పెద్దఎత్తున మహిళా కాంగ్రెస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు..

కార్వాన్ ఆగష్టు8ప్రభాతవార్త

జియాగూడ డివిజన్ ప్రాంతంలోని శ్లోక ఉన్నతపాఠశాలలో డైరెక్టర్, ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు,వైస్‌ప్రిన్సిపల్ అమిత్‌చరన్‌ల పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థినివిద్యార్థులతో బోనాల వేడుకలను డప్పువాయిద్యాలతో, శివ సత్తుల విన్యాసాలు, పోతురాజుల వేశధారణలతో ఆటపాటలతో ఘనంగా నిర్వ హించారు. భారీ ఊరేగింపుతో మహంకాళీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు.

ఎస్సీ బాలికల వసతి గృహం నిర్మించాలి

-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్

వసతి గృహాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

చేవెళ్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త:

చేవెళ్లలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు నూతన వసతిగృహం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు, వార్డెన్‌తో మాట్లాడి వసతిగృహ సమస్యలపై సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవతీసుకొని, స్పందించి, ఎస్సీ బాలికలకు నూతన వసతి గృహం నిర్మాణంజరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన వసతిగృహం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలు

ఘట్‌కేసర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

ఇంజినీరింగ్ విద్యలో అకాడమిక్ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పరిశోధన, కమ్యూనికేషన్ స్కిల్స్, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జెఎన్‌టియుహెచ్ రెక్టార్-ఎస్వి. యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ డా.ఎ.దామోదరం సూచించారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కెపిఆర్ఐటి)లో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సమారంభ్-2026 ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎన్‌టియుహెచ్ రెక్టార్ దామోదరం పాల్గొని ప్రసం గించారు. సింఫ్రోనీ సంస్థ విపి సొల్యూషన్ అర్కిటెక్, ఇన్నోవేషన్ స్టేషన్ లీడర్ ఈశ్వర్ మామిడి గౌరవఅతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో కెపిఆర్ఐటి చైర్మన్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్, సెక్రటరీ కొమ్మూరి రాకేష్, డైరెక్టర్ స్ట్రాటజీస్ కొమ్మూరి దివ్యశ్రీ, సిఈఓ ప్రొఫెసర్ సిడి.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, అడ్వైజర్ జివికె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విచ్చేసినఅతిథులను వైస్‌చైర్మన్ ప్రశాంత్ రెడ్డి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని జెస్సికా ప్రదర్శించిన శాస్త్రీయనృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెపిఆర్ ఐటి పూర్వ విద్యార్థిని దీపిక రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది. నూతన విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యాసదుపాయాలు, శిక్షణ, ప్లేస్‌మెంట్స్, పరిశోధన-ఆవిష్కరణ అవకాశాలు, విద్యార్థి క్లబ్‌లు, క్రీడలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

విద్యుత్ తీగలతో ప్రాణాలకు ముప్పు

-గబ్బిలాలపేటలో ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంటు వైర్లు

-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

జవహర్‌నగర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:

జవహర్‌నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని గబ్బిలాలపేటలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఇళ్లపై, రహదారులవెంట అస్తవ్యస్తంగా వేలాడుతున్న కరెంటు వైర్లతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. తడిసిన తీగల వల్ల విద్యుత్ షాక్‌లు, షార్ట్‌సర్క్యూట్‌లు, అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై చిన్నపిల్లలు, వృద్ధులు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం జరిగితే తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఫిర్యాదులు బుట్టదాఖలేనా?

ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదం జరిగాక స్పందిస్తారా?

ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన విద్యుత్ తీగలను సరిచేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత హడావు